2న ముమ్మిడివరంలో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జూన్ 2 ముమ్మిడివరం ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను సోమ కలెక్టరేట్లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 14 కంపెనీలు పాల్గొంటాయని, సుమారు 1150 ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. జాబ్‌మేళాని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ సత్తిబాబు, పీడీ డిఆర్‌డిఎ శివశంకర్, ఎపిడి జిలాని, లోకమాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ నాగబాబు, వికాస మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

అర్జీల పరిష్కారానికి చర్యలు

- స్పందనలో 150 అర్జీలు
- కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను వేగవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర హెచ్‌ఎం, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు ల తో కలిసి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాస్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. అర్జీలు రీఓపెన్ కు ఆస్కారం లేని రీతిలో పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో 150 మంది అర్జీదారులు రెవెన్యూ, హౌసింగ్, ఆర్‌అండ్‌బి, ఇరిగేషన్, ఎక్సైజ్, డిఆర్‌డిఎ, పంచాయతీ రాజ్, పోలీసు, డిసిహెచ్‌ఎస్, వైద్య, ఆరోగ్య శాఖ , ఎపిఎస్పిడిసిఎల్ (విద్యుత్ శాఖ) పింఛన్లు, రేషన్ కార్డ్స్, వికలాంగులు తదితర శాఖల కు సంబంధించి జిల్లా కలెక్టర్ కు అర్జీలు అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం అనంతరం సోమవారం స్పందన కార్యక్రమంలో అర్జీలు పెట్టుకున్న వికలాంగులైన.. రామచంద్రపురం మండలం కందుల పాలెం గ్రామానికి చెందిన దంగేటి సత్యనారాయణ, సఖినేటిపల్లి మండలం పల్లెపాలానికి చెందిన మరియమ్మ, మామిడికుదురు మండలం కారవాక గ్రామానికి చెందిన కే.పోలేరమ్మ, సఖినేటిపల్లి మండలం లాకుపేట కు చెందిన ఆకుల బేబీ వెంకటలక్ష్మి, మల్కిపురం మండలం విశ్వేశ్వరపురం గ్రామానికి చెందిన సరెళ్ళ జ్యోతి కుమారిలకు ట్రైసైకిళ్లను, అమలాపురం మండలం ఇమ్మిడివరప్పాడు గ్రామానికి చెందిన కారెం నరసింహమూర్తికి వీల్ ఛైర్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పంపిణీ చేశారు. ఒక్కొక వీల్ చైర్, ట్రై సైకిల్ ఖరీదు రూ.8వేలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ ఐసిడిఎస్ సత్యవాణి, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ శివ శంకర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యం అధికారి దుర్గారావు దొర, డిపిఒ మధుసూదన్, జెడి అగ్రికల్చర్ కాకి నాగేశ్వరరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పందనలు అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

టిడ్కో కాలనీలో సమస్యలను పరిష్కరించాలని వినతి

రామచంద్రపురం వేసవిలో తాగునీరు, తదితర సమస్యలను పరిష్కరించాలని రామచంద్రపురం కొత్తూరులో టిడ్కో కాలనీ వాసులు ఆర్‌డిఒ సింధుకు వినతి పత్రం అందజేశారు. అదే విధంగాఇక్కడ ఉన్న కోళ్ల ఫారం మూసివేయాలని, యుద్ధ ప్రాతిపదికన మంచినీరు సౌకర్యం కల్పించాలని సోమవారం స్పందనలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బి.సిద్ధూ మాట్లాడుతూ. రామచంద్రపురం ఒకటవ వార్డు కొత్తూరు టిడ్కో కాలనీ లో ఈగలు సమస్యను పరిష్కరించాలన్నారు. కాలనీకి ఆనుకుని ఉన్న కొత్తూరు కోళ్ళ ఫారం ను వెంటనే మూసివేయాలని, కనీస మౌలిక సదుపాయాలు అయిన తాగునీరు తక్షణమే కల్పించాలన్నారు. టిడ్కో కాలనీ లో వర్షం వస్తే అంతా మునిగి పోతుందన్నారు. కాలనీలో చెత్త పేరుకుపోయిందన్నారు. టిడ్కో కాలనీలో మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులను నియమించి శుభ్రం చేయించాలన్నారు. కాలనికి రోడ్డు నిర్మాణం లేక ఇబ్బందిపడుతున్నారని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. టిడ్కో ఇళ్లు వచ్చిన పేదలందరికి ఉచిత పట్టాలు మంజూరు చేయాలన్నారు. కాలనీలో ప్రజలకు రేషన్, వద్ధులకు పింఛను అక్కడే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ ఐఎఫ్‌టియు కార్యదర్శి ఎం.రాజు, ఎఐకెఎంఎస్ నాయకులు అంబటి కృష్ణ, వెంకటరమణ, టి.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్, విజయ లక్ష్మి, కుమార్, నవీన తదితరులుపాల్గొన్నారు.

ఈదురుగాలుల విధ్వంసం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఈదురుగాలుల ఆదివారం రాత్రి కె.గంగవరం మండలంలోని పలు చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీనితో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. దంగేరు గ్రామం లో నాలుగు స్తంభాలు, పాత కోట వద్ద మూడు, కుందూరు లంకలో ఒక స్తంభం పడిపోయినట్లు కె.గంగవరం విద్యుత్ శాఖ ఎఇ తెలియజేశారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి విద్యుత్ పునరుద్ధరించామని ఆయన వివరించారు. మరికొన్ని సర్వీసులు సోమవారం సాయంత్రానికి పునరుద్ధరిస్తామని వివరించారు. అదే విధంగా పామర్రు శివాలయం వద్ద ఒక భారీ వక్షం పూజారి ఇంటిపై పడి ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదు. ఈదురు గాలులకు విద్యుత్ శాఖకు నష్టం వాటిల్లింది.

దంగేరులో పడిపోయిన విద్యుత్ స్తంభం

పామర్రులో ఇంటిపై పడిన భారీ వృక్షం

రహదారుల అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి-రావులపాలెం

కొత్తపేట నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.సోమవారం రావుల పాలెంలో రూ.12 కోట్లతో చేపట్టనున్న ఆర్ అండ్‌బి రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గంలో రహదారి పనులతో పాటు పలు అభివద్ధి పనులు కొన సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కర్రీ లక్ష్మీ నాగదేవి, జెడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, రావులపాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, రుద్రరాజు రమేష్ రాజు, సిఆర్‌సి అధ్యక్షులు టి.నాగమోహనరెడ్డి, కర్రి అశోక్ రెడ్డి, చాంబర్ మాజీ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

జగనన్న పాలవెల్లువ సర్వే వేగవంతానికి పిలుపు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని గ్రామాలలో జగనన్న పాల వెల్లువ సర్వే వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఎంపిడిఒ నాతి బుజ్జి ఆదేశించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో డిజిటల్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ సర్వే ప్రతీ రోజు ప్రతీ గ్రామ వాలంటీర్ లాగిన్ అయి సర్వే అయ్యేలా చూడాలన్నారు. సర్వే చేసిన వివరాలు, డిజిటల్ అసిస్టెంట్ లాగిన్ కు వచ్చినవి వెంటనే లాగిన్ నుంచి అప్రూవల్ చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం అను కార్యక్రమములో ఎవరైతే పిటీషన్ పెట్టుకున్నారో వాటిని సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలాన్నారు. ఆయుష్మాన్ భారత్ ఇకెవైసిలో మిగిలిన ఉన్న డేటా ను వెంటనే పూర్తి చేయాలన్నారు.

రైస్ మిల్లర్ల ఆగడాలను అరికట్టాలి

- కలెక్టర్‌కు ప్రజాసంఘాల నాయకులు, కౌలు రైతుల వినతి
- కౌలు రైతుల నుంచి రూ.వేలు వసూలు

ప్రజాశక్తి-అమలాపురం

కౌలు రైతులు రైస్ మిల్లర్ల ఆగడాలను భరించలేకపోతున్నారని వాటిని తక్షణం అరికట్టాలని కౌలు రైతు సంఘం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ కలెక్టర్‌ను డిమాండ్ చేసింది. కౌలు రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ స్పందనలో వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ హిమాన్షూ శుక్లా కి సోమవారం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కౌలు రైతులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కౌలు రైతులు స్వేచ్ఛగా అమ్ముకునే పరిస్థితులేవన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెబుతున్నప్పటికీ మధ్య దళారుల చేతుల్లో కౌలు రైతులు మోసపోతున్నారని వాపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైస్ మిల్లర్లు ఒక బస్తాకు 10 నుంచి 20 కేజీల అదనంగా రైతుల నుంచి తీసుకుంటున్నారని వారు వాపోయారు.

గన్నవరం కౌలు రైతు ఆదిమూలపు సూరయ్య కాపు అనే రైతు నుంచి 20 టన్నుల ధాన్యాన్ని కొలుగోలు చేసిన రైస్ మిల్లర్ రూ.24వేలు చెల్లిస్తే కానీ ధాన్యాన్ని తీసుకోబోమని డిమాండ్ చేశారన్నారు. దీంతో ఆ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా చెల్లించారని కలెక్టర్ వద్ద వాపోయారు. తక్షణం ఈ సమస్య పరిష్కారం చేయాలని సివిల్ సప్లయి డిఎం సుధాసాగర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామంలో గత పంటలో సాగు నీరందక పంటలు అన్నీ నాశనం అయ్యాయని ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ శుక్లా కి పలు దఫాలు వినతిపత్రాలు సంఘం ఆధ్వర్యంలో అందజేశారన్నారు. ఆరోజు ఆగ్రామంలో ఐదు చోట్ల చెక్ డ్యామ్‌లు నిర్మాణానికి కలెక్టర్ ఇరిగేషన్ అధికారులు ఆదేశించారన్నారు. అయితే నేటికీ పనులు ప్రారంభం కాలేదని తక్షణం ఐదు చోట్ల చెక్ డ్యామ్‌లు నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్టక్రమంలో ఆదిమూలపు సూరయ్యకాపు, పి.వెంకట సాయిబాబు తదుతరుల పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

అవార్డు గ్రహీతలతో ప్రజాప్రతినిధులు తదితరులు

వాలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-కొత్తపేట

వాడపాలెంలో ఆర్‌బికె నందు సోమవారం వాలంటీర్ వందనం కార్యక్రమాన్ని పంచాయతీ సెక్రెటరీ యస్.రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి మార్గాన గంగాధర్, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి పాల్గొని ప్రతి ఒక్క వాలంటీర్‌కు సేవా మిత్ర అవార్డుతో సత్కరించి రూ.పది వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమము లో వైస్ ఎంపిపి బండారు మంగతాయారు, ఎంపిటిసి సభ్యుడు నేలపూడి భృమారాజు, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పెదపూడి త్రిమూర్తి శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులు మట్టా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

'అరిశెట్టి' నేత్రాలు దానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పామర్రులో సోమవారం అరిశెట్టి సత్యనారాయణ మరణి ంచారు. కుటుంబ సభ్యు ల అంగీకారంతో కాకినాడ కు చెందిన బాదం బాలకష్ణ ఐ బ్యాంకు వారు మృతుని నేత్రాలను సేకరించారు. దీనితో కె.గంగవరం మండలంలో ఇప్పటివరకు 31 మంది నేత్రదానం చేశారు.



సత్యనారాయణ(ఫైల్)

కార్టూ'నిజం'

మనల్ని మాత్రం ఎవరూ దత్త పుత్రులుగా స్వీకరించట్లేదురా..!!

బాలబాలాజీకి టేకు సింహాసనం అందజేత

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామికి వేలంగి(కాకినాడ) వెంకన్న చౌదరి,మణికుమారి దంపతులు రూ.1లక్షా 60 వేలు టేకు సింహాసనాన్ని సోమవారం ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకష్ణ కు అందజేశారు. ఈ సంద్భంగా తిరుమల శింగరాచార్యులు, గొడవర్తి శ్రీనివాసాచార్యులు దాత దంపతులచే ప్రత్యేక పూజలు చేయించారు. ఛైర్మన్ దాత దంపతులకు స్వామివారి చిత్రపటం ప్రసాదాలు అందజేశారు. గతంలో స్వామివారికి దాత వెండి మకర తోరణం సమర్పించారని ఇఒ డి.శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.

వాడపల్లి వెంకన్న అన్నదాన ట్రస్టుకు విరాళాల

ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్టుకు సోమవారం విరాళాలు వెల్లువెత్తాయి భీమవరానికి చెందిన పెరుమాళ్ళ వెంకట సత్యనారాయణ మూర్తి సుజాత దంపతులు రూ.1,01,116, పెనుమంట్రకు చెందిన కె.శ్రీనివాస్ రెడ్డి, నాగ స్వప్న దంపతులు రూ.10 వేలు, రాజమహేంద్రవరానికి చెందిన కె.శ్రీనివాసులు, ఉషారాణి దంపతులు రూ.11,116, ఊబలంక కు చెందిన కె.శ్రీనివాస్ రెడ్డి, నాగమణి దంపతులు రూ.10,116, రావులపాలానికి చెందిన ఎస్.శంకర్ కుమార్ రెడ్డి, విజయలక్ష్మి దంపతులు రూ.18 వేలు, పెదలంకకు చెందిన టి.వెంకటశివ రావు రూ.10, 116లను ఛైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కార్యనిర్వహణ అధికారి సత్యనారాయణ రాజుకు అందజేశారు అర్చక బందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి స్వామివారి చిత్రపటం అందించారు.

దాత దంపతులకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఛైర్మన్

శిథిలావస్థలో బోడిపాలెం వంతెన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

బోడిపాలెం వంతెన శిథిలావస్థకు చేరుకుంది. అయినా ప్రతి నిత్యం వందలాది లారీలు 40-50 టన్నుల మట్టి లోడ్ తో ఇటుక బట్టీలకు వెళుతూ వుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో లంక గ్రామాల సమీపంలోఉన్న బోడిపాలెం వంతెన శిథిలావస్థకు చేరుకుంది. బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ వంతెన గతకాలం నుండి పాలకులు, అధికారులు శిథిలావస్థలో ఉన్న వంతెన నిర్మిస్తామని అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప సంబంధిత అధికారులు ఇంతవరకు వంతెన నిర్మాణ పనులు చేపట్టలేదు. కేదార్ లంక, వీధి వారి లంక, నారాయణ లంక గ్రామస్థులు ప్రతి నిత్యం ఏ చిన్న పని కైనా కొత్త పేట, రావులపాలెం, అమలాపురం వంటి ప్రాంతాలకు వెళ్ళాలంటే ఈ వంతెనే ఆధారం. ఈ వంతెన కాస్తా కూలి పోతే తమ పరిస్థితి ఏంటని లంక గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారుల పై అతి వేగం తో భారీ వాహనాలు వెళ్లడం వల్ల వద్ధులు , పిల్లలు ఇబ్బందులు పడుతున్నారనిఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..పోలీస్ రెవెన్యూ అధికారులు దీనిపై దష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను లంక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వంతెనపై అధిక లోడుతో వస్తున్న మట్టి లారీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

మహానాడు విజయవంతంపై కృతజ్ఞతలు

ప్రజాశక్తి-మండపేట

మహానాడు విజయవంతం చేసిన ప్రజలలకు ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన మొదటి మేనిఫెస్టోతో మహిళా పక్ష పాతిగా నిరూపించుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బిసిలకు రక్షణ చట్టం ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-అయినవిల్లి

మహానాడు సభలో బిసిలకు రక్షణ చట్టం ప్రకటనపై డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ సాధికార కమిటీ డైరెక్టర్ కుడుపూడి దుర్గారావు హర్షం వ్యక్తంచేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహానాడు సభలో ఈ నెల 27న ఇటీవల కాలంలో బిసిలపై జరిగిన దాడులను నిరసిస్తూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు దృష్టికి పలువురు నాయకులు తీసుకువచ్చారన్నారు. రాబోయే కాలంలో బిసిలకు రక్షణ చట్టం తీసుకురావాలని ప్రతిపాదించారన్నారు. ఈ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని రాజమహేంద్రవరంలో ఈ నెల 28న జరిగిన మహానాడులో బిసిలకు రక్షణ చట్టం తీసుకువస్తామని చంద్రబాబు ప్రకటిం చారనారు. ప్రకటన చేసిన చంద్రబాబుకు, ప్రతిపదించిన శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్, రామచంద్రపురం నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి రెడ్డి సుబ్రహ్మణ్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

'వాత్సల్య' దరఖాస్తుల పరిశీలన

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మిషన్ వాత్సల్య పథకం లబ్ధి పొందేందుకు పెట్టుకున్న దరఖాస్తులను సోమవారం ఎంపిడిఒ నాతి బుజ్జి సిడిపిఒ పి.శారద పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడూతూ మండలంలోని 386 మంది దరఖాస్తు చేసుకున్నారని, 186 దరఖాస్తులు పరిశీలించామన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ వి.కుమారి, అంగన్ వాడీ టీచర్లు ఉన్నారు.

గుడ్ సీడ్ ఫౌండేషన్‌కు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి-అమలాపురం

గుడ్ సీడ్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న వివిధ సేవాకార్యక్రమాలకు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఎన్ టి ఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాద్ లో ఎఫ్‌టిపిసి ఇండియా ఏర్పాటు చేసిన ఉత్తమ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షురాలు కుంచే సునీత రమణారావుకు ప్రముఖ నటుడు, నిర్మాత,వ రాజీ ఎంపి మాగంటి మురళీమోహన్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి మురళీమోహన్ మాట్లాడుతూ మనం ఎంత సంపాదించినా అందులో ఉండే తప్తికన్నా అభాగ్యులకు సేవలందించడంలోనే నిజమైన సంతప్తి ఉంటుందన్నారు. అందుకు పాటుపడుతున్న గుడ్ సీడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కుంచే రమణారావు, సునీత దంపతులు అభినందనీయులని అన్నారు.

పురస్కారం అందుకుంటున్న సునీత

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి- ఐ.పోలవరం

ప్రజలకు తాగు నీటి సమస్యలు వస్తే తమ దష్టికి, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకు వస్తే పరిష్కా రానికి చర్యలు చేపడతామని తెలియ జేయాలని కేశనకుర్రు గ్రామ సర్పంచ్ బీర సత్య కుమారి విలేకరులకు తెలిపారు. అన్నారు. కేశనకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కవాని చెరువు, పేర్రాజు చెరువు, అల్లూరి వారి చెరువు, పెద్దపేట, పెదలంక గ్రామాలకు వేసవిని దష్టిలో ఉంచు కొని దాహార్తిని తీర్చడానికి ప్రతి రోజు తాగునీటి సరఫరాను వాటర్ ట్యాంకర్ల ద్వార గ్రామ ప్రజలకు అందజేస్తున్నాని ఆమె తెలిపారు.

ట్యాంకర్ల ద్వారా తాగునీటిసరఫరా

రోడ్డు ప్రమాదంలో ఎంపిటిసి మాజీ సభ్యుని దుర్మరణం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సమనస గ్రామం రంగాపురానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యుడు కరెళ్ళ రామాంజనేయులు ఆదివారం కొత్తపేట సమీపంలో జరిగిని రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడుకు వెళ్లి తన ద్విచక్ర వాహనం మీద తిరిగి వస్తూ ఉండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఆయన ఘటనా స్థల ంలోనే మృతి చెందారు. రామాంజనేయులుకు ఇద్దరు సంతానం. రామాంజనేయులు మృతి పట్ల పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి సమనస సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్ తదితరులు సంతాపం తెలిపారు.

కె.రామాంజనేయులు(ఫైల్)

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మృతిని కుటుంబానికి పార్టీ తరపున రూ.10 లక్షల సాయం అందించనున్నట్లు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. ఈ మేరకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

రామాంజనేయులు మృతి బాధాకరం

కొత్తపేట మహానాడు నుంచి తిరిగి వస్తూ రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు కరెళ్ల రామాంజనేయులు మృతి చెందడం బాధాకరమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే రామచంద్రపురం టిడిపి ఇన్‌చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యాం, అమలాపురం మాజీ ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు, కొత్తపేట మాజీ ఎంఎల్ఎ బండారు తదితరులు కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో ఉన్న రామాంజనేయులు మృతదేహాన్ని సందర్శించారు.

కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీలో అఖిల్‌కు 24వ ర్యాంకు

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

జనుపల్లి గ్రామానికి చెందిన కొలిశెట్టి వీర సత్య సాయిబాబా అఖిల్ ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. గత నవంబర్ లో వెలువడిన ఫలితాల్లో అఖిల్ ఆల్ ఇండియాలో 24వ ర్యాంక్ సాధించారు. కలకత్తాలో ఇటీవల జరిగిన సదస్సులో సర్టిఫికెట్ తో పాటు మెడల్ ను కూడా అందుకున్నట్లు అఖిల్ సోమవారం తెలిపారు. అఖిల్‌కు తల్లిదండ్రులు తదితరులు అభినందనలు తెలిపారు.

మెడల్,సర్టిఫికెట్‌తో అఖిల్

జెవికె స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గౌతమి మున్సిపల్ హైస్కూల్లోని జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్ ను మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా జగనన్న విద్యా కానుక అందించాలన్న లక్ష్యంతో మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ఎయిడెడ్ స్కూల్‌తో కలిపి 69 పాఠశాలలలోని 7005 విద్యార్థులకు జగనన్న విద్యా కానుక అందించనున్నామన్నారు. ఇందులో భాగంగా 4563 బెల్టులు, యూనిఫామ్ తో పాటు ఒకటో తరగతి విద్యార్థులకు బొమ్మలతో కూడిన డిక్షనరి, ఆరవ తరగతి విద్యార్థులకు ఆక్స్ఫర్డ్ డిక్షనరి, 6 నుంచి 10 తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు ప్రభుత్వం అందించనుందన్నారు. ప్రస్తుతం 45 వేల పాఠ్యపుస్తకాలు, షూస్ స్టాక్ పాయింట్ కి వచ్చాయన్నారు. మరొక 15 వేల పుస్తకాలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు.

స్టాక్ పాయింట్ పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాజు

గొల్లవిల్లిలో పూడికతీత పనులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్ల విల్లి పంచాయతీ పరిధిలో ఉపా ధి పనులు ముమ్మ రంగా జరు గుతు న్నా యి. పంచా యతీ లోని వాడపర్రు కాశి చెరువులో ఉపాధి కూలీ లు చేస్తున్న పూడికతీత పనులను సోమవారం సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ పరిశీలించారు. 1900 పని దినాలు ఈ చెరువులో పూడికతీత ద్వారా కూలీలకు ఉపాధి కల్పించనున్నారు. ఇప్పటికే అమత్ సరోవర్ పథకంలో గొల్లవిల్లి యల్లారం చెరువు పూడికతీత పనులు తుది దశకు చేరుకున్నాయి.వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ముళ్ల ధనలక్ష్మి ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న గొల్లవిల్లి సర్పంచ్ శ్రీదుర్గ

నేరాలు ఘోరాలు

పిడుగు పడి రైతు కూలీ మృతి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

పిడుగు పడి రైతు కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని భద్ర వరంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ జి.సతీష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి కట్టమూరి అర్జున్ రావు (41) వ్యవసాయ కూలీగా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి వేసిన గాలివానకు పిడుగు పడి అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అర్జున్ రావు మృతితో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

అర్జునరావు మృతదేహం

సుధాకర్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

గోదావరిలో ఈతకు వెళ్లి యువకుడు మృత్యువాత

ప్రజాశక్తి-రామచంద్రపురం

కోటిపల్లి వద్ద గోదావరిలో స్నానానికి దిగిన యువకుడు మత్యువాత పడ్డాడు.కోటిపల్లి ఎస్సీ పేటకు చెందిన కొంబత్తుల సుధాకర్ (28) స్నానం చేసేందుకు గోదావరిలో దిగాడు. కొంత దూరం ఈత కొట్టిన తర్వాత ఆయాసపడి మునిగిపోయాడు. స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం సాయంత్రం మతదేహం లభ్యమయింది. మృతునికి తల్లిదండ్రులు భార్య ఉన్నారు. ఇన్‌ఛార్జి ఎస్ఐ ఆచార్యులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒక రెస్టారెంట్‌లో కూలి పని చేసే రాగంపేట గ్రామానికి చెందిన గొడ్డా సత్యవతి (39) పని ముగించుకుని రెస్టారెంట్‌లో పని చేసే అబ్బాయి బైక్‌పై ఇంటికి వెళుతుండగా బైక్ పైనుంచి జారిపడి గాయపడింది. కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ తెలిపారు.

లారీని తప్పించబోయి యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు దుర్మారణం పాలైన ఘటన స్థానిక అచ్చంపేట పిజి కాలేజ్ తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకొంది. పోలీసులు అందించిన సమాచారం మేరకు సామర్లకోట మండలం జి.మేడపాడుకు చెందిన ఏడిద సూర్యనారాయణ (33) ఉద్యోగ రీత్యా రమణయ్యపేట మురళీధర్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. స్నేహితుడిని సామర్లకోట స్టేషన్‌లో దింపి వస్తుండగా లారీని ఓవర్ టేక్ చేస్తూ బ్యాక్ టైర్లో పడిపోయారు. ఈ క్రమంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించాడు. తిమ్మాపురం ఎస్ఐ కేసు విచారణ చేపట్టారు.

ఫోన్‌లో వేధింపులపై మహిళ ఫిర్యాదు

ప్రజాశక్తి- కడియం

ఫోన్‌లో వేధింపులపై వేమగిరికి చెందిన ఒక మహిళ దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేశారు. కొన్ని రోజుల క్రితం గుర్తు తెలియని నెంబర్ నుంచి తనకు రూ.2 వేలు ఫోన్‌పే ద్వారా వచ్చాయన్నారు. వెంటనే అదే నెంబర్‌కు ఆ మొత్తాన్ని తిరిగి పంపేశానన్నారు. అప్పటి నుంచి అదే నెంబర్ నుంచి వాట్సాప్ కాల్ చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. అదనంగా డబ్బులు చెల్లించాలని, లేకుంటే ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానంటూ బెదిరింపులకు దిగుతున్నారన్నారు. అంతేకాకుండా మార్ఫింగ్ చేసి న్యూడ్ ఫోటోలను తనకు పంపుతున్నారన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫోన్ నెంబర్ ఆధారంగా విచారణ చేపట్టారు. అజ్ఞాత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి వేధింపులకు పాల్పడితే వెంటనే దిశ ఎస్ఓఎస్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కన్నబాబు

'మ్యానిఫెస్టోను కాపీ చేసిన చంద్రబాబు నాయుడు'

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పక్క రాష్ట్రంలో విజయం సాధించిన పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి రాజమహేంద్రవరం మహానాడులో వల్లించారని కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు ఎద్దేవా చేశారు. సోమవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి మేనిఫెస్టోపై కన్నబాబు విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు సుభిక్షమైన పాలనలో ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరూ టిడిపిని ఏనాడో మరిచిపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ఘాటుగా సమాధానం చెబుతారన్నారు. చంద్రబాబు కోతలు, మాటల వల్ల ప్రజలు ఆయనను దూరం పెట్టిన విషయం గుర్తించాలన్నారు. 2014 తెలుగుదేశం మేనిఫెస్టోలో 650 అంశాలు పొందుపరిచారని కనీసం అందులో పది అంశాలు కూడా అమలు చేయలేదన్నారు. దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 32 లక్షల మందికి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించే బాధ్యత చేపట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల ఆరాధ్య దైవమన్నారు.

మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లు (60) కాకినాడలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించారు. 1999లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన వెంకటేశ్వర్లు విజయం అంచుల వరకు వచ్చి ఓటమి పాలయ్యారు. సుమారు ఐదుసార్లు ఎంఎల్ఎగా పోటీ చేసి ఓటమి చెందినా, 2004లో ఎంఎల్ఎగా విజయం సాధించారు. తన పరిపాలనా కాలంలో గొర్రెపూడి జి.వేమవరం ఎత్తిపోతల పథకం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించారు. పెద్ద సంఖ్యలో సామూహిక వివాహాలు జరిపించి పేదల దంపతులకు మంగళసూత్రాలు, పట్టు వస్త్రాలు అందజేశారు. ఎవరికి ఆపద వచ్చినా తానున్నానంటూ ఆదుకునేవారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. కాకినాడ రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థిగా సీటు దక్కినా అనివార్య కారణాల వల్ల ఆ సీటు నులుకుర్తి వెంకటేశ్వరరావుకు కేటాయించడంతో తాను పోటీ నుంచి తప్పుకున్నారు. అనంతరం వైసిపిలో చేరినప్పటికీ టికెట్ కేటాయించకపోవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధ పడుతున్న దొమ్మేటి సోమవారం రాత్రి అకస్మాత్తుగా మరణించారు.

దళిత యువకుని హత్యపై విచారణకు ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

ధర్నా చేస్తున్న నాయకులు

పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన దళిత యువకుడు ఏనుగుపల్లి అప్పన్న హత్య కేసులో సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ధర్నా చౌక్ వద్ద బాధితులు, బంధువులు ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాజబాబు మాట్లాడుతూ పిఠాపురం సిఐ నిర్లక్ష్య వైఖరిని నిరసించారు. హత్య కేసులో నిందితుడైన పిఠాపురం మండలం విరవ గ్రామానికి చెందిన బోను బాబ్జిపై అట్రాసిటీ, హత్యా నేరం కేసులు నమోదు చేయాలన్నారు. హత్య జరిగి ఆరు నెలలు గడిచినా దోషులను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. కేసును తారుమారు చేసి బోను బాబ్జిని తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. తక్షణమే బాబ్జిని అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్‌పికి వినతిపత్రం ఇచ్చారు. దీనిపై ఎస్‌పి స్పందిస్తూ తానే స్వయంగా విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యదర్శి బి.రమేష్, సహాయ కార్యదర్శి కడితి సతీష్, నాయకులు నారాయణరావు, వర్ధనపు శివాజీ, రంప ఏసమ్మ, సులోచన, వెంకటరత్నం పాల్గొన్నారు.

రూరల్ ఎంఎల్ఎ కన్నబాబు ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ర్యాలీలో పాల్గొన్న ఎంఎల్ఎ కన్నబాబు

దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 32 లక్షల మందికి స్థలం ఇచ్చి ఇల్లు కట్టించే బాధ్యత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టారని వైసిపి జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఎ కురసాల కన్నబాబు అన్నారు. సోమవారం కాకినాడ రూరల్ వైద్య నగర్‌లో తన నివాసం నుండి సర్పవరం జంక్షన్ మీదుగా తిమ్మాపురం జగనన్న కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎల్ఎ కన్నబాబు మాట్లాడుతూ చంద్రబాబు మతిభ్రమించి మాట్లాడుతున్నారని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే వారిని సమాధులు కట్టుకోవడానికి అనడంపై పేదలంటే ఎంత చులకన తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను నిర్వహించి సామాన్యులకు అందించారన్నారు. రాష్ట్రంలో 15 వేల పంచాయతీలు ఉంటే జగనన్న కాలనీలు 17,000 ఉన్నాయని తెలిపారు. అనంతరం జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. ఈ బైక్ ర్యాలీలో ఎఎంసి చైర్మన్ గీసాల శ్రీను, ఎంపిపిలు గోపిశెట్టి పద్మజా బాబ్జి, పెంకె శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసిలు నురుకుర్తి రామకృష్ణ, యాళ్ల సుబ్బారావు, శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పంపన రామకృష్ణ, కోరాడ దుర్గాప్రసాద్, గీసాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీపై దృష్టి

ప్రజాశక్తి - తాళ్లపూడి

పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్త నుంచి సంపద తయారీపై దృష్టి సారించాలని డిపిఒ జగదాంబ అధికారులకు సూచించారు. సోమవారం తాళ్లపూడి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాధికతో కలిసి స్పందనలో పాల్గొన్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. పన్నులు వసూళ్ల 80 శాతం పూర్తి చేసి జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అధికారులతో ముడిపడి ఉన్న కోర్టు వ్యవహారాలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే కోసం జిల్లాలో 45 ప్రాంతాలకు మ్యాపులు వచ్చాయని ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులను ఆదేశించామని తెలిపారు

సబ్ ప్లాన్ నిధులు రీ షెడ్యూల్ చేయాలి

ప్రజాశక్తి-గండేపల్లి

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం నిధులు రూ.25 వేల కోట్లు రీ షెడ్యూల్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం కరపత్రాలు పంపిణీ చేశారు. పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మరోతి శివ గణేష్ సోమవారం నీలాద్రిరావుపేట అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 1982లోనే డ్వాక్రా పథకాన్ని ఇందిరాగాంధీ ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కర్ణాటకలో అమలు చేస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పథకాలను కాపీ కొట్టి టిడిపి మ్యానిఫెస్టోలో పెట్టిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వత్సవాయి సత్యనారాయణ రాజు, డాక్టర్ నక్కా సత్యనారాయణ, అవసరాల వేంకటాచల సుధాకర్, గొంపా కొండబాబు, చంద్రమౌళి, వెంకటరత్నం, కాటి జయ, యాళ్ల కుమార్, తంగెళ్ల గణేష్ పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-జగ్గంపేట

పేదల ఆకలి తీర్చడానికే అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. జగ్గంపేట కేంద్రంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం వారపు సంతలో భూపాలపట్నం సర్పంచ్ వీరం రెడ్డి కాశిబాబు ఆర్థిక సాయంతో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానంలో పాల్గొన్న జ్యోతుల నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ రద్దు చేసిన ఈ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేందుకు జగ్గంపేటలో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహ వద్ద ఈ అన్నదానం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్లింగం కుమార్, ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, వీరంరెడ్డి కాశిబాబు, కొత్త కొండబాబు, బోండా రాజేష్, ఎండి కాజా, వేములకొండ జోగారావు, నేదూరి గణేష్, దేగల సత్తిబాబు, కోడూరి రమేష్, వైభోగుల కొండబాబు యాదవ్, తుమ్మల కిషోర్, మారిశెట్టి గంగ, కొండ్రోతు శ్రీను, కురుమళ్ల నాగేశ్వరరావు, పలివెల ఏసు రాజు, పంపనబోయిన అప్పాజీ, గొంతిన బాబ్జి, ఆదినారాయణ పాల్గొన్నారు.

యానాం వార్తలు

31 నుంచి మెగా కంటి వైద్యశిబిరాలు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలో మూడు ఉచిత మెగా కంటివైద్య శిబిరాలను ఈ నెల 31 నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు వీటిని ప్రజానికం సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. ఈ శిబిరాల్లో భాగంగా రోగులకు ఉచిత వైద్యపరీక్షలు, క్యాటరాక్ట్ ఆపరేషన్లు, కళ్లజోళ్లు, మందులు సైతం ఉచితంగా ఇస్తారని తెలిపారు. ఈ నెల 31న గిరియాంపేట కామరాజర్ ప్రభుత్వ హైస్కూల్, జూన్ 2న దరియాలతిప్ప కెలర్ నారాయణన్ ప్రభుత్వ హైస్కూల్, 4వ తేదీన కనకాలపేట కెవిఎన్ ప్రభుత్వ హైస్కూల్‌లో కంటివైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

పిడబ్ల్యుడి ఇఇగా వీరసెల్వం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

ఆర్ఎఒశ్రీఅ సత్కరిస్తున్న ఇఇ వీర సెల్వం

యానాం ప్రజా పనుల శాఖ (పిడబ్ల్యుడి) నూతన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కె.వీరసెల్వం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. అనంతరం పిడబ్ల్యుడి అధికారులు ఘనంగా ఆహ్వానించి,శుభాకాంక్షలు తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి, తదితరులు

బాపనయ్య నాయుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మేయర్‌గా పని చేసిన బెజవాడ బాపనయ్య నాయుడు వర్ధంతి సందర్భంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకష్ణ, బెజవాడ నిరంజన్, బాపనయ్య నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాబు ప్రవేశపెట్టింది మాయాఫెస్టో : మంత్రి వనిత

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్, ధవళేశ్వరం

చంద్రబాబు ప్రవేశపెట్టింది మ్యానిఫెస్టో కాదు... మాయా ఫెస్టో అని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల పూర్తయిన సందర్భంగా పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడారు. ప్రజలను మభ్య పెట్టడం చంద్రబాబు వైఖరి అన్నారు. 98 శాతం హామీలను నెరవేర్చింది వైసిపి ప్రభుత్వమేనన్నారు. పంగిడిలో మంత్రి వనిత జెండా ఊపి ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. పంగిడి నుంచి కాపవరం, ధర్మవరం, పెనకనమెట్ట, దొమ్మేరు గ్రామాల మీదుగా కొవ్వూరు పట్టణంలో ప్రధాన మర్గాల గుండా మంత్రిక్యాంపు కార్యాలయం వరకూ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. పాల్గొన్నారు. ధవళేశ్వరంలో వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో బైకుర్యాలీ నిర్వహించారు. భారీ వర్షం పడుతున్నా లెక్కచేయకుండా కార్యకర్తలు ఉత్సాహంగా ఈ బైకు ర్యాలీలో పాల్గొన్నారు.

సత్కార సభకు వాలంటీర్ల గైర్హాజరు

ప్రజాశక్తి-తాళ్ళరేవు

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ పొన్నాడ

తాళ్ళరేవులో సోమవారం నిర్వహించిన సత్కార సభకు హాజరు కాని వాలంటీర్లు సరైన కారణాలు చూపకపోతే తొలగించాలని ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ ఆదేశించారు. సూర్య భాస్కర కళ్యాణ మండపంలో మండల స్థాయి వాలంటీర్ల సత్కార సభ ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు సుమారు 92 మంది వరకు వాలంటీర్లు డుమ్మా కొట్టడంతో ఎంఎల్ఎ పొన్నాడ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన సేవలకు సత్కారం చేసి అభినందించాలని సభ ఏర్పాటు చేస్తే వాలంటీర్లు అందరూ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. తక్షణం అందరికీ సోకాజ్ నోటీసులు అందజేసి సరైన సమాధానం ఇవ్వకపోతే తక్షణం తొలగించాలని ఎంపిడిఒ అనుపమను ఆదేశించారు. అనంతరం హాజరైన వాలంటీర్లను గ్రామాలవారీ సత్కరించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా సేవ చేస్తున్న వాలంటీర్లను గుర్తించి సత్కరించడం ప్రభుత్వ గొప్పతనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, జెడ్‌పి మాజీ చైర్మన్ దున్నా జనార్ధనరావు, వైసిపి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాద గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు టిల్లపూడి నాగేశ్వరరావు, సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసిని దేవి, పాల్గొన్నారు.

వాలంటీర్లకు ఘన సన్మానం

ప్రజాశక్తి-గోకవరం

వాలంటీర్లను సన్మానిస్తున్న నాయకులు

మండలంలోని రంపయర్రంపాలెం పంచాయతీ కార్యాలయంలో వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు ఆధ్వర్యంలో వాలంటీర్లను సోమవారం ఘనంగా సత్కరించారు. సేవా మిత్ర పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గోకవరం మండలం సచివాలయం కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కర్రి సూరా రెడ్డి గోకవరం టౌన్ ప్రెసిడెంట్ చింతల అనిల్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరసాల ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న వాలంటీర్లకు నగదు పురస్కారాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తొట్టా సత్యనారాయణ, డి.వెంకటరత్నం, ఎ.వెంకటేశ్వరరావు, పాటి అప్పలరాజు, కె.శివరామకృష్ణ, పి.సత్యానందం, పంచాయతీ కార్యదర్శి గోపన్నదొర తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం

శిలాఫలకం ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ శ్రీనివాస్ నాయుడు

జలజీవన్ మిషన్‌లో భాగంగా ఏర్పాటు చేయనున్న తాగునీటి ట్యాంక్ పనులకు నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు సోమవారం భూమి పూజ చేశారు. ఉంగ్రాజవరంలో వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ట్యాంకు నిర్మాణ స్థలం వద్ద శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడారు. ఆర్‌కె.నగర్ కాలనీలో రూ.5.82 కోట్లతో 2లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకును నిర్మిస్తున్నామన్నారు. తొందరలోనే నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఉచితంగా తాగునీటిని అందిస్తామని తెలిపారు. అనంతరం ఉంగ్రాజవరం గ్రామ సచివాలయం-1, వెల్నెస్ సెంటర్-1, సచివాలయం-3 భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు, ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, జడ్‌పిటిసి సభ్యులు నందిగం భాస్కరరామయ్య, రాష్ట్ర కుర్ని కరికాల భక్త బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల సూర్య వెంకటమంగాదేవి సర్పంచ్ మెండే వెంకట్రావు, ఎంపిడిఒ శ్రీనివాస్, తహశీల్దార్ జి.కనకరాజు, డిఇ టి.శ్రీనివాస్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కడియం

కడియం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గ్రంథాలయ సభ్యులు ఉప్పులూరి చిట్టియ్య విద్యార్థులకు వ్యసాయం, రైతులపై అవగాహన కల్పించారు. వ్యవసాయం దైవంతో సమానం అన్నారు. రైతులే దేశానికి వెన్నుముక అని వివరించారు. అనంతరం విద్యా ర్థులకు కథలు, క్రాఫ్టులు నేర్పించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ శ్రీదేవినిర్మల, వెంకటేశ్వర్లు, రిషిత, కె.ప్రసాద్, విద్యా ర్థుల తల్లిదండ్రులు, సచివాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పిఠాపురం మండలం, కోలంక గ్రామానికి చెందిన ముంజవరపు రాజేష్ కుమార్, తండ్రి: సన్యాసిరావు (లేటు) గారికి చెందిన **పాస్‌పోర్టు నెం. F3305565** హైదరాబాదు పాస్‌పోర్టు అధికారులచే మంజూరు చేయబడినది. సదరు పాస్‌పోర్టును అడ్రసు మార్పుమరియు రెన్యువల్ చేయుట నిమిత్తం కోలంకలోని మా ఇంటి దగ్గర నుండి పిఠాపురం పోలీసు స్టేషను ఏరియాలో జిరాక్సు నిమిత్తం వెళుచుండగా దారిలో ఎక్కడో పడిపోయినది. ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు అందజేయగలరు.

ముంజవరపు రాజేష్ కుమార్
తండ్రి: సన్యాసిరావు (లేటు), డో.నెం.3-8,
కోలంక, పిఠాపురం మండలం.
సెల్: 77802 72521

ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్ల ఫ్యూజ్ వైర్లు

ప్రజాశక్తి-మండపేట

సీతానగరంలో ట్రాన్స్‌పార్మర్ ఫ్యూజ్ వైర్లు

పాలతోడులో ..

మండలంలోని ఏడిద సీతానగరం నుండి మెర్నిపాడు వెళ్లే మెయిన్ రోడ్డు కాలువ చెంతన, పాలతోడు - వెలగతోడు మెయిన్ రోడ్డులోని పొలంలోను ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లల ఫ్యూజ్ వైర్లకు రక్షణ వలయం లేకపోవడంతో ప్రమాదాలను తలపిస్తోంది. ఈ వైర్లు చేతికి అందేంత ఎత్తులో ఉన్న నేపథ్యంలో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందని రైతులు, వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారు. మరికొద్ది రోజుల్లో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యుత్ తీగలకు రక్షణ వలయం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

రంపఎర్రంపాలేనికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామానికి ఎంఎల్ఎ జ్యోతులు చంటిబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైసిపి కన్వీనర్ పాటి రాంబాబు అన్నారు గ్రామానికి చెందిన పలువురికి ఉన్నత పదవులు అందించారన్నారు. వైసిపి మండల అధ్యక్షునిగా పాటి రాంబాబు, తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులుగా కర్రి వెంకటశివరామకృష్ణ, గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కమిటీ డైరెక్టర్‌గా పెనుగొండ సత్యానందం, తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా పాటి సూర్యనారాయణ, గోకవరం సొసైటీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా తొట్టా సత్యనారాయణలకు పదవులను ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ జ్యోతులకు కృతజ్ఞతలు తెలిపారు. కర్రి శివరామకష్ణ, పెనుగొండ సత్యానందంలను గోకవరం మండలం సచివాలయల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాలప్రసాద్, గోకవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కర్రి సూరారెడ్డి, గోకవరం టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్‌లతో కలిసి రాంబాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోట్ట సత్యనారాయణ, పాటి అప్పలరాజు, అడబాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం

ప్రజాశక్తి-కొత్తపేట

వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమనిమండల టిడిపి అధ్యక్షుడు..కంఠంశెట్టి శ్రీనివాసరావు విమర్శించారు. సోమవారం ఆయన విలేకరులతో నియోజకవర్గంలో ప్రజల బాగోగులును గాని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు గాని వైసిపి నేతలకు పట్టలేదని విమర్శించారు. మహిళలు, యువత, రైతులు భవిష్యత్తుకు మహానాడులో చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ప్రకటనతో ప్రజలుకు భరోసా కలిగించారు. సమావేశంలో ముత్యాల బాబ్జి, అవిడి మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి తాతాజీ, కొత్తపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, వానపల్లి ఉప సర్పంచ్ గనిశెట్టి వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

కాకినాడ నగరపాలక సంస్థ

ఆర్.ఓ.సి.నెం.2679/2017/F3 తేది.29-05-2023

షార్టు టెండరు నోటీసు

కాకినాడ నగరపాలక సంస్థ నగరములో జోన్-1 లోని వివిధ వార్డులలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ ఖాళీ స్థలములలో గుర్తించిన సుమారు 445 ఖాళీస్థలములలో చెత్త మరియు వ్యర్ధములను తొలగించుటకు మరియు ఖాళీస్థలములను శుభ్ర పరుచుటకు గాను 50 మంది పనివారిని 13 రోజులు పాటు పనికి ఏర్పాటు చేయుటకు గాను ఆన్లైన్ టెండరు పిలుచుటకు కాలవ్యవధి లేనందున అత్యవసర దృష్ట్యా షార్టు టెండరు (బాక్స్ టెండర్లు) కోరబడుచున్నవి. సదరు టెండర్లు ఈ దిగువ తెలిపిన విధముగా కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన అధికారిచే గాని స్వీకరించబడును. సదరు టెండర్లు ది.03-06-2023 సాయంత్రం గం॥ 4:00 ల వరకు స్వీకరించి అదే రోజు గం॥ 4:30 ని॥లకు అప్పటికి హాజరు అయిన టెండరు దారుల సమక్షములో తెరవబడును. టెండరు షెడ్యూల్ ఖరీదు మరియు ధరావత్తు చెల్లించుటకు ఆఖరు తేది. 02-06-2023.

వ.నెం.	వివరములు	అంచనా మొత్తం రూ.	ధరావత్తు రూ.	టెండరు షెడ్యూల్ ఖరీదు రూ.
1.	కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో జోన్-1 లోని వివిధ వార్డులలో గుర్తించిన సుమారు 445 ఖాళీస్థలములలో చెత్త మరియు వ్యర్థములను తొలగించుటకు మరియు ఖాళీస్థలములను శుభ్ర పరుచుటకు గాను 50 మంది పనివారిని 13 రోజులు పాటు పనికి ఏర్పాటు చేయుటకు పనివారికి రోజుకి రూ.612/- చొప్పున 50 పనివారికి ఏర్పాటు చేయుటకు (612/-×50×13 రూ.3,97,800/-)	రూ.4,69,404/- (GST18% తో కలిపి రూ.71,604/-)	రూ.11735/-	రూ.1000/- రూ.180/- VAT

ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళల యందు ప్రజారోగ్య విభాగము నుండి తెలుసుకొనవచ్చును.

సం/- **కమీషనరు,** నగరపాలక సంస్థ, కాకినాడ